క్లుప్తంగా

ఓటర్లకు స్లిప్‌లు పంపిణీ



బీఎన్‌కండ్రిగలో ఓటర్లకు స్లిప్‌లను పంపిణీ చేస్తున్న వీఆర్‌ఓ

బుచ్చినాయుడుకండ్రిగ: ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు ఉన్నవారికి స్లిప్‌లను వీఆర్‌ఓలు పంపణీ చేసినట్లు మండల ఎన్నికల అధికారి శివయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 13వ తేదీన ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగుతాయని, ఓటు వేయడానికి పోలింగ్ బూత్ కోసం బుచ్చినాయుడుకండ్రిగలోని జెడ్పీ ఉన్నత పాఠశాల్లోని గదిని కేటాయించడం జరిగిందన్నారు. మండలంలో ఉపాధ్యాయుల ఓట్లు 36 ఉండగా, పట్టభద్రుల ఓట్లు 976 ఉన్నాయని తెలిపారు. ఓటరు లిస్టు సిద్ధంగా ఉందని చెప్పారు. ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఆర్‌ఐ వెంకటసుబ్బయ్య, సీనియరు అసిస్టంట్ నాగరాజురెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రేపు పిచ్చాటూరు సంత రద్దు

పిచ్చాటూరు: ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో సోమవారం పిచ్చాటూరులో నిర్వహించే వారపు సంతను రద్దు చేస్తున్నట్లు సర్పంచ్ కేజీ రోస్ రెడ్డి తెలిపారు. స్థానిక సచివాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. పోలింగ్ జరగనున్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను ఆనుకుని సంత జరిగే చోటు ఉండడం వల్ల ఈ నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందన్నారు. కూరగాయల సంత రద్దు విషయాన్ని గుర్తించి సోమవారం ప్రజలు ఎవరూ సంతకు రావద్దని ఆయన విజ్ఞప్తి చేశారు.

శ్మశానానికి దారి కల్పించండి



శ్మశానానికి వెళ్లేదారిలో ముళ్లపొదలు

బుచ్చినాయుడుకండ్రిగ: మండలంలోని వెస్టువరత్తూరు గ్రామంలో శ్మశానానికి వెళ్లే దారిలో ముళ్లపొదలు, గుంతలు ఉండడంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. శ్మశానం గ్రామానికి ఒకటిన్నర కిలోమీటరు దూరంలో ఉండడంతో శవాలను ముళ్లపొదల్లో తీసుకెళ్లలేకపోతున్నారు. శ్మశానానికి వెళ్లే మొత్తం ముళ్లపొదలు విస్తరించి ఉన్నాయి. వాటిని తొలగించాలని పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని గ్రామస్తులు వాపోతున్నారు. ఉన్నతాధికారులు స్పందించి దారి సౌకర్యం ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

మెరుగైన వైద్యం.. ప్రభుత్వ ధ్యేయం

రాష్ట్రప్రభుత్వం విద్య, వైద్య రంగాలకు పెద్దపీట వేస్తున్న విషయం విదితమే. ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలన్న సదుద్దేశంతో పీహెచ్‌సీల అభివృద్ధికి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేకంగా నిధులు కేటాయిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రోగుల ఇళ్ల వద్దకే వెళ్లి వైద్యసేవలు అందించడానికి ప్రభుత్వం తాజాగా ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోంది. సత్యవేడు నియోజకవర్గం నాగలాపురంలోని పీహెచ్‌సీ నిర్మాణానికి రూ.2 కోట్లు నిధులు మంజూరు చేయగా అధునాతన హంగులతో ఆస్పత్రి భవనం రూపుదిద్దుకుని ప్రారంభానికి సిద్ధమైంది.

- విద్య, వైద్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్న రాష్ట్ర ప్రభుత్వం
- ఎమ్మెల్యే చొరవతో నాగలాపురంలో నూతన పీహెచ్‌సీ భవన నిర్మాణం
- రూ.2 కోట్లు నిధులు మంజూరు చేసిన ప్రభుత్వం
- ఎన్నికల కోడ్ ముగియగానే ప్రారంభించేలా ఏర్పాట్లు



నాగలాపురంలో ప్రారంభోత్సవానికి ముస్తాబైన ప్రాథమిక ఆరోగ్యకేంద్ర భవనం

పిచ్చాటూరు: గ్రామీణ ప్రజలకు 24 గంటలు ప్రభుత్వం వైద్యం అందించడానికి ప్రత్యేకంగా దృష్టి సారించింది. అందులో భాగంగా పాత పీహెచ్‌సీల స్థానంలో కొత్తవాటిని నిర్మిస్తోంది. నాగలాపురం మండలకేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పాడుబడగా, వైద్యసిబ్బంది విధులు నిర్వహించడానికి ఇబ్బంది పడేవారు. ఈ సమస్యను స్థానిక ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం దృష్టికి తీసుకెళ్లగా, ఆయన వెంటనే ప్రభుత్వానికి నివేదించారు. స్పందించిన ప్రభుత్వం రూ.2 కోట్లు నిధులను మంజూరు చేసింది. ప్రస్తుతం నిర్మాణ పనులు చాలా వరకు పూర్తయ్యాయి. ఆస్పత్రి నుంచి మెయిన్ రోడ్డు వరకు సిమెంట్ రోడ్డు నిర్మాణం చేపడుతున్నారు. ఎన్నికల కోడ్ ముగియగానే వైద్యాధికారులు, ఎమ్మెల్యేతో చర్చించి డీఎంహెచ్‌ఓ ఆదేశాల మేరకు ప్రారంభించనున్నారు.

ఆపరేషన్లు జరిగేలా..

ప్రస్తుతం నిర్వహిస్తున్న 10 పడకలతోనే పీహెచ్‌సీ నూతన భవనాన్ని ప్రారంభించనున్నారు. భవిష్యత్తులో అవసరాలను బట్టి ఆస్పత్రి స్థాయిని పెంచుకునే అవకాశం ఉంది. నూతన భవనం ఉన్నందు వల్ల పీహెచ్‌సీలో ప్రసవం, కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేసేలా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. గతంలో ఇదే ఆస్పత్రిలో కాన్పులు, కుటుంబ నియంత్రణ చేసే వారని గుర్తు చేస్తున్నారు.

సీఎం జగనన్నకు కృతజ్ఞతలు



నాగలాపురంలో పీహెచ్‌సీ భవనం దుస్థితిని జగనన్న దృష్టికి తీసుకెళ్లా. వెంటనే నూతన భవనానికి రూ.2 కోట్లు మంజూరు చేశారు. ఏడాది కాలంలోనే భవన నిర్మాణం పూర్తి అయింది. ఈ ఆస్పత్రి స్థాయిని 30 పడకలు పెంచడానికి కృషి చేస్తా. కాన్పులు, కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు ఇక్కడే చేపట్టేందుకు ఉన్నతాధికారులతో చర్చిస్తాను. నిధులు మంజూరు చేసిన సీఎం జగనన్నకు కృతజ్ఞతలు.

– కోనేటి ఆదిమూలం, ఎమ్మెల్యే, సత్యవేడు

ఆపరేషన్లు చేస్తే బాగుంటుంది



కొత్తగా నిర్మించిన ఆస్పత్రి భవనంలో కాన్పులు, కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేయాల్సి ఉంది. గతంలో ఇవన్నీ ఈ ఆస్పత్రిలో జరిగేవి. ప్రస్తుతం సత్యవేడు, పుత్తూరు వంటి బయటి ప్రాంతాలకు రెఫర్ చేస్తున్నారు. ఇక్కడే జరిగేలా చూస్తే గ్రామీణ ప్రజలకు అనుకూలంగా ఉంటుంది.

– మోహన్ మొదలి, నాగలాపురం

ఉన్నతాధికారులు అనుమతిస్తే..



నాగలాపురం 24 పీహెచ్‌సీలో కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేయడానికి ఉన్నతాధికారులు అనుమతిస్తే చేయడానికి సిద్ధంగా ఉన్నాం. అయితే ప్రస్తుతం పీహెచ్‌సీలకు వచ్చే కేసులను ఏరియా ఆస్పత్రులకు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లకు రెఫర్ చేయమని మాకు ఆదేశాలు ఉన్నాయి. ఇక మొదటి కాన్పు, సిజేరియన్లు ఏరియా, సీహెచ్‌సీలకు రెఫర్ చేస్తున్నాం. మిగిలిన రెండో, మూడవ కాన్పులు ఇక్కడే చేస్తున్నాం.

– నాగరాజు, పీహెచ్‌సీ వైద్యాధికారి, నాగలాపురం

అంజి వినాయకునికి హోమ పూజలు



హోమ పూజల్లో పాల్గొన్న అంజూరు శ్రీనివాసులు

శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరాలయంలో కొలువై ఉన్న అంజి వినాయకునికి శనివారం సంకట చతుర్దశిని పురస్కరించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. హోమ పూజలు చేశారు. ఇటీవల ఈ పూజలను ఆర్జితసేవగా పాలకమండలి నిర్ణయించడంతో భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. ఆలయ పండితులు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాలకమండలి చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

విద్యతో అన్ని రంగాల్లో అభివృద్ధి



అవగాహన కల్పిస్తున్న అరుణ

ఏర్పేడు: విద్యతో అన్ని రంగాల్లో అభివృద్ధి చెందవచ్చని యువనేస్తం అసోసియేషన్ మండల కో–ఆర్డినేటర్ అరుణ అన్నారు. మండలంలోని కుప్పయ్యకండ్రిగ, మోదుగులపాలెం, కుమ్మరిమిట్ట ఎస్టీ కాలనీల్లో శనివారం విద్యార్థులు, తల్లిదండ్రులతో విద్యపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ బడుల్లో నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయులతో బోధన ఉంటుందన్నారు. బడీడు పిల్లలు బడిలో ఉండాలని అవగాహన కల్పించారు.

నేడు వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ వేడుకలు

పిచ్చాటూరు: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహిస్తామని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం అన్నారు. శనివారం ఆయన పిచ్చాటూరు మండలం రామగిరిలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో ఎమ్మెల్యే సమావేశమయ్యారు. నియోజకవర్గంలోని ఏడు మండల కేంద్రాల్లో ఆదివారం ఉదయం మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి చిత్రపటానికి నివాళులు అర్పించి, కేక్ కట్ చేయాలని సూచించారు. కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్లు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే కోరారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆదిమూలం

పదో తరగతి పరీక్షలు ఎంతో కీలకం

శ్రీకాళహస్తి: విద్యార్థులకు పదవ తరగతి పరీక్షలు ఎంతో కీలకమని జిల్లా సమగ్ర శిక్ష ఏఎంవో శివశంకరయ్య అన్నారు. పట్టణంలోని పానగల్‌లో ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం పదవ తరగతి విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఏఎంవో మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తులో ఏ ఇంటర్వ్యూకు వెళ్లినా పదవ తరగతి మార్కులనే ప్రామాణికంగా తీసుకుంటారని చెప్పారు. అందుకే తల్లిదండ్రులు తమ పిల్లలు చక్కగా పరీక్షలు రాసేందుకు అవసరమైన వాతావరణాన్ని కల్పించాలన్నారు. చదువులో కాస్త వెనుకబడిన విద్యార్థులు ప్రస్తుతం ఉన్న సమయం సద్వినియోగం చేసుకుని మంచి ఫలితాలు సాధించేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం లక్ష్మన్న, సీఆర్పీ మునిమోహన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఏఎంవో శివశంకరయ్య

విద్యార్థులకు క్రమశిక్షణ అవసరం



ఏర్పేడు సమావేశంలో మాట్లాడుతున్న సునీత

ఏర్పేడు: విద్యార్థులకు క్రమశిక్షణ అవసరమని ప్రధానోపాధ్యాయురాలు సునీత అన్నారు. మండలంలోని బండారుపల్లి, ఏర్పేడు, పాపానాయుడుపేట పాఠశాలల్లో శనివారం పేరెంట్స్ కమిటీ సమావేశం నిర్వహించారు. హెచ్‌ఎం మాట్లాడుతూ ఈ ఏడాది పదవ తరగతిలో 100 శాతం ఉత్తీర్ణతను సాధించడానికి కృషి చేస్తున్నట్లు వివరించారు. సాయంత్రం విద్యార్థులకు పాఠశాలలో ప్రత్యేక తరగతులను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టిపెట్టినట్లు పేర్కొన్నారు. తల్లిదండ్రులు ఇళ్ల వద్ద రాత్రిళ్లు చదివించాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రామినాయుడు, సుభాష్‌చంద్రదాస్, గురప్ప, చంద్రశేఖర్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

న్యూట్రియేషన్ కిట్లు అందజేత



న్యూట్రియేషన్ కిట్లు అందజేస్తున్న శేఖర్

ఏర్పేడు: మండలంలోని పెనుమల్లంలో శనివారం స్ఫూర్తి ఫౌండేషన్, సిర్డ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు న్యూట్రియేషన్ (పోషకాహారం) కిట్లు అందజేశారు. పెనుమల్లం, రావిళ్లవారికండ్రిగ పరిసర ప్రాంతాల్లో 30 మంది పేద విద్యార్థులను గుర్తించి వారికి 12 రకాల పౌష్టికాహార పదార్థాలతో కలిగిన బ్యాగ్‌లను అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. చదువుతో పాటు ఆరోగ్యం కూడా ముఖ్యమేనని అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సిర్డ్ స్వచ్ఛంద సంస్థ కార్యదర్శి శేఖర్, అక్షర యజ్ఞం సంస్థ కో–ఆర్డినేటర్ తేజోవతి, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి

తొట్టంబేడు(శ్రీకాళహస్తి రూరల్): మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పోలింగ్ కేంద్రాలకు సంబంధించి ఏర్పాట్లు పూర్తి చేశారు. మండలంలో 27 పంచాయతీల్లో ఉన్న పట్టభద్రులు, ఉపాధ్యాయులు ఈ పోలింగ్ కేంద్రంలో ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఈ ఏర్పాట్లపై శనివారం అధికారులు పరిశీలించారు. మండలంలో మొత్తం 1004 ఓట్లు ఉన్నాయి. పాఠశాలలో 2 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఇప్పటికే ఓటరు స్లిప్‌లను అధికారులు ఓటర్లకు అందించారు. ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని అధికారులు సూచించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు పటిష్ట బందోబస్తు చేస్తున్నారు.

పేర్నాటి, పర్వతరెడ్డిని గెలిపించండి

- ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పిలుపు
- పార్టీ బలపరిచిన అభ్యర్థులకు మద్దతుగా విస్తృత ప్రచారం

పిచ్చాటూరు: పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ బలపరిచిన పేర్నాటి శ్యామ్‌ప్రసాద్‌రెడ్డిని, పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పిలుపునిచ్చారు. శనివారం ఆయన పిచ్చాటూరు మండలం రామగిరిలో ఎమ్మెల్యే కాళంజేరి, కృష్ణాపురం గ్రామాల్లో నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు. అనంతరం పోలింగ్ రోజు పార్టీ అనుసరించనున్న వ్యూహంపై పార్టీ కేడర్‌తో ఎమ్మెల్యే చర్చించారు. కార్యక్రమంలో నాగలాపురం మండల కన్వీనర్ అపరంజిరాజు, మండల సచివాలయ కన్వీనర్ మోహన్ మొదలి, ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు ఎస్‌ఎం సురేష్, ఎంటీసీ మహేంద్ర, నాయకులు ఉదయరెడ్డి, మురళీ రెడ్డి, శ్రీనివాసులు,మహేష్, పలువురు ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు, నాయకులు, కార్యకర్తలు, పట్టభద్రులు, టీచర్లు పాల్గొన్నారు. పేర్నాటి శ్యామ్‌ప్రసాద్‌రెడ్డికి మద్దతుగా పిచ్చాటూరు మండలం కీళపూడి సచివాలయ పరిధిలోని గ్రామాల్లో పార్టీ శ్రేణులు శనివారం ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ పాలపద్మనాభం, మాజీ సర్పంచ్ రఘు తదితరులు పాల్గొన్నారు.



పిచ్చాటూరు: రామగిరిలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే ఆదిమూలం

సత్యవేడు: తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పేర్నాటి శ్యామ్‌ప్రసాద్ రెడ్డికి తొలి ప్రాధాన్యత ఓటు వేయాలని జెడ్పీటీసీ విజయలక్ష్మి కోరారు. శనివారం మాస్టర్‌స్కూల్ అధినేత శ్రీనివాసులు రెడ్డి, ఉపాధ్యాయులతో కలసి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో పల్లికొండేశ్వరస్వామి ధర్మకర్తల మండలి సభ్యులు మునివేలు, సచివాలయ కన్వీనర్ మురళి, మునికుమార్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

నారాయణవనంలో..

నారాయణవనం: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బలపరచిన పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పేర్నాటి శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి, ఉపాధ్యాయ అభ్యర్థి చంద్రశేఖర్‌రెడ్డికి మద్దతుగా పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు ప్రచారం ముమ్మరంగా చేశారు. మాజీ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి, ఎంపీపీ దివాకర్ రెడ్డి, సర్పంచ్ సుబ్రమణ్యంరెడ్డి, సింగిల్‌విండో డైరెక్టర్ హేమచంద్రారెడ్డి, సచివాలయ కన్వీనర్ నాదమునిరెడ్డి, పార్టీ నాయకులు, గృహ సారథులు తదితరులు పాల్గొన్నారు.

బీఎన్ కండ్రిగలో..

బుచ్చినాయుడుకండ్రిగ: వైఎస్సార్‌సీపీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పేర్నాటి శ్యామ్‌ప్రసాద్‌రెడ్డికి, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డికి తొలి ప్రాధాన్యత ఓటు వేసి, అత్యధిక మెజారిటీతో గెలిపించాలని మండల కన్వీనరు అరణివిద్యానాథరెడ్డి కోరారు. ఆయన శనివారం మండలంలోని పలుగ్రామాల్లో ప్రచారం చేశారు. కార్యక్రమంలో జిల్లా వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శులు జొన్నల గోపాల్‌రెడ్డి, గురునాథం, నాయకులు పాల్గొన్నారు.

వరదయ్యపాళెంలో..

వరదయ్యపాళెం: తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పేర్నాటి శ్యామ్‌ప్రసాద్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించి ఆశీర్వదించాలని మండల పార్టీ కన్వీనర్ నాయుడు దయాకర్ రెడ్డి కోరారు. శనివారం పులివల్లం, కారిపాకం గ్రామ పంచాయతీల్లో పార్టీ శ్రేణులు ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

ముగిసిన ప్రచారం

పిచ్చాటూరు: ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం శనివారం సాయంత్రం 4 గంటలకు ముగిసింది. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు శనివారం సాయంత్రం 4 నుంచి సోమవారం సాయంత్రం 4 గంటల వరకు 144 సెక్షన్ అమల్లోకి వచ్చిందని ఎస్‌ఐ శ్రీకాంత్ రెడ్డి తెలిపారు.

శాంతియుత వాతావరణంలో ఎమ్మెల్సీ ఎన్నికలు

వరదయ్యపాళెం: శాంతియుత వాతావరణంలో ఎమ్మెల్సీ ఎన్నికలు నిర్వహిస్తామని శ్రీసిటీ డీఎస్పీ జగదీష్ నాయక్ తెలిపారు. సత్యవేడు నియోజకవర్గంలోని వరదయ్యపాళెం, సత్యవేడు, నాగలాపురం మండలాలకు సంబంధించి ఎమ్మెల్సీ ఎన్నికల పర్యవేక్షణ అధికారిగా శ్రీసిటీ డీఎస్పీ జగదీష్ నాయక్‌ను నియమించింది. ఈ మేరకు శనివారం ఆయన 3 మండలాల్లో ఎన్నికలు జరగనున్న పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. అక్కడ బ్యారికేడ్లు ఏర్పాటు, ఇతర సౌకర్యాల ఏర్పాట్ల గురించి స్థానిక రెవెన్యూ అధికారులతో చర్చించారు. అనంతరం వరదయ్యపాళెం పోలీస్ స్టేషన్ వద్ద జరిగిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఓటు హక్కు కలిగిన పట్టభద్రులు, ఉపాధ్యాయులు నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకునే విధంగా ఏర్పాట్లు చేపట్టామన్నారు. దుష్ప్రచారాలను నమ్మొద్దని సూచించారు. పోలింగ్ కేంద్రాల వద్ద అన్ని ఏర్పాట్లను పర్యవేక్షిస్తామన్నారు. కార్యక్రమంలో శ్రీసిటీ సీఐ శ్రీనివాసులు, ఏఎస్‌ఐ షణ్ముగం, సిబ్బంది ఉన్నారు.



వరదయ్యపాళెం: హైస్కూల్‌లో పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న శ్రీసిటీ డీఎస్పీ జగదీష్ నాయక్

భారీ మెజారిటీతో గెలిపించండి



గుత్తివారిపల్లిలో ప్రచారం చేస్తున్న సిపాయి సుబ్రమణ్యం



ప్రచారం చేస్తున్న అంజూరు తారక శ్రీనివాసులు



రేణిగుంటలో ఓట్లు అభ్యర్థిస్తున్న నాయకులు

రేణిగుంట: వైఎస్సార్ సీపీ బలపరచిన ఎమ్మెల్సీ అభ్యర్థులు పేర్నాటి శ్యామ్ ప్రసాద్‌రెడ్డి, పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని ఉమ్మడి చిత్తూరు స్థానిక సంస్థల ఎమ్మెల్సీ సిపాయి సుబ్రమణ్యం కోరారు. ఆయన శనివారం మండలంలోని గుత్తివారిపల్లిలో ఎన్నికల ప్రచారం చేశారు. వెఎస్సార్ సీపీ అభ్యర్థులను గెలిపించాలంటూ ఓటర్లకు కరపత్రాలను అందజేశారు. రేణిగుంట 1వ వార్డులో పట్టణ ప్రధాన కార్యదర్శి జగన్, తారకరామానగర్‌లో మన్యం శ్రీనివాసులురెడ్డి ఆధ్వర్యంలో విస్తృతంగా ప్రచారం చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు తిరుమలరెడ్డి, లోకనాథరెడ్డి, మునిరెడ్డి, చీరాలరెడ్డి, కన్నయ్య, రాజేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

శ్యామ్‌ప్రసాద్‌రెడ్డిని గెలిపించండి

శ్రీకాళహస్తి: ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ తరఫున పోటీ చేస్తున్న పేర్నాటి శ్యామ్‌ప్రసాద్ రెడ్డిని గెలిపించాలని శ్రీకాళహస్తీశ్వరాలయ పాలకమండలి చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు కోరారు. పట్టణంలోని 10, 12, 15వ వార్డుల పరిధిలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు కోళ్లూరు హరినాథ్‌నాయుడు, గణేష్, సెన్నీరుకుప్పం శేఖర్, కంఠా ఉదయ్‌కుమార్, బాలిశెట్టి నరసింహ, సుందరరామిరెడ్డి, నంద రాజు, సురేష్, పీఎం చంద్ర, సుబ్బరాయులు, అస్లామ్ తదితరులు పాల్గొన్నారు.

పేర్నాటిని గెలిపించండి

ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ పట్టభద్రుల అభ్యర్థి పేర్నాటి శ్యాం ప్రసాద్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని వైఎస్సార్ సీపీ బీసీ సెల్ పట్టణ అధ్యక్షులు అర్కాడ్ శంకర్ కోరారు. పట్టణంలోని బీపీ అగ్రహారం, పానగల్, శ్రీసాయిరాం వీధి, గంగమ్మవీధుల్లో అభ్యర్థి కరపత్రాలతో శనివారం జోరుగా ప్రచారం నిర్వహించారు. పట్టభద్రులను కలిసి ప్రథమ ప్రాధాన్యత ఓటును పేర్నాటి శ్యాం ప్రసాద్ రెడ్డికి వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో కార్యకర్తలు ఎ.బాబు, మునిరామయ్య, నాగేంద్రరెడ్డి, సురేష్, నారాయణ పాల్గొన్నారు.

గ్రామాల్లో ఎన్నికల ప్రచారం

ఏర్పేడు: మండలంలోని గ్రామాలన్నింటిలో శనివారం ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం ముమ్మరంగా సాగింది. ఏర్పేడులో సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు నల్లపాలెం శివయ్య, చెన్నంపల్లి, పాపానాయుడుపేట, చిందేపల్లి, రావిళ్లవారికండ్రిగ సర్పంచ్‌లు లక్ష్మి, లలిత, పెంచలయ్య, రాధాకృష్ణ ఆధ్వర్యంలో ఓటర్లను కలిసి వైఎస్సార్ సీపీ బలపరచిన ఎమ్మెల్సీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని కరపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు తంబా సుబ్రమణ్యం, గోవిందస్వామి, వైఎస్సార్ సీపీ నాయకులు రమేష్ రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, హరిప్రసాద్, రాజశేఖర్, సుమన్‌రెడ్డి, గోపీ యాదవ్ పాల్గొన్నారు.

శ్రీకాళహస్తిలో 144 సెక్షన్ అమలు

శ్రీకాళహస్తి: పట్టణంలో శాసనమండలి ఎన్నికల నేపథ్యంలో ఆదివారం 144 సెక్షన్ విధిస్తున్నట్లు పురపాలక సంఘ కమిషనర్ బాలాజీ నాయక్ తెలిపారు. ఈ మేరకు శనివారం ఓ ప్రకటన విడుదల చేశారు. శనివారం సాయంత్రం 4 గంటల నుంచి సోమవారం సాయత్రం 4 గంటల వరకు 144సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. ఈ నేపథ్యంలో ప్రజలు గుంపులు గుంపులుగా ఉండరాదన్నారు. బహిరంగ ప్రదేశాల్లో ఎలాంటి సమావేశాలు నిర్వహించరాదని తెలిపారు. అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.